Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 32] AMARAVATI, FRIDAY, 26th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th July, 2019.

## L. A. BILL No. 32 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATIONS ACT, 1953.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Act, 2019. *Short title, and commencement.*

(2) It shall be deemed to have come into force with effect on and from the 6th July, 2019.

2. In the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953, in the Schedule, after entry 116, the following new entry shall be added, namely: - *Amendment of Schedule. Act No. 2 of 1954.*

"117. The office of the Special Representative of the Andhra Pradesh Government at Andhra Pradesh Bhavan in New Delhi ".

3. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2019 is hereby repealed. *Repeal of Ordinance No.3 of 2019.*

## STATEMENT OF OBJECTS AND REASONS

Section 10 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953 (Act No.2 of 1954) provides that no person shall be disqualified for being chosen as, or for being, a Member of the Andhra Pradesh Legislative Assembly or Legislative Council on the ground that he holds any of the offices specified in the Schedule to the said Act. As the Office of the Special Representative of the Andhra Pradesh Government at Andhra Pradesh Bhavan in New Delhi is not included in the Schedule, it has now been decided to include the same in the Schedule so that the holder of the office of the Special Representative of the Andhra Pradesh Government at Andhra Pradesh Bhavan in New Delhi does not incur disqualification under Article 191 of the Constitution of India for being chosen as or for being a member of the Legislative Assembly or Legislative Council of the State of Andhra Pradesh.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953 suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2019 (A.P. Ordinance No.3 of 2019) was promulgated by the Governor on the 6th July,2019.

The Bills seeks to replace the said Ordinance and to give effect to the above decision.

Y.S. JAGAN MOHAN REDDY,
CHIEF MINISTER.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Y.S. JAGAN MOHAN REDDY,**
CHIEF MINISTER.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

## 2019, జూలై 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 32వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము మరియు ప్రారంభము.*

(2) ఇది 2019, జూలై 6వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953 లోని అనుసూచిలో 116వ నమోదు తరువాత ఈ క్రింది క్రొత్త నమోదును చేర్చవలెను, అదేదనగా,- *అనుసూచికి సవరణ. 1954లో 2వ చట్టము.*

"117. న్యూ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనమునందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కార్యాలయము.".

3. ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) అధ్యాదేశము, 2019 ఇందుమూలముగా రద్దు చేయబడినది. *2019లోని 3వ అధ్యాదేశము రద్దు.*

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953 (1954లోని 2వ చట్టము) యొక్క 10వ పరిచ్ఛేదము సదరు చట్టమునకు గల అనుసూచిలో నిర్దిష్టపరచిన పదవులలో దేనినైనా ఆయన కలిగివున్న కారణముచేత ఆంధ్రప్రదేశ్ శాసనసభ లేదా శాసనమండలి సభ్యునిగా ఎన్నుకొనబడుటకు లేదా సభ్యునిగా ఉండుటకు అతనిని నిరర్హునిగా చేయబడరాదని నిబంధిస్తున్నది. న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనమునందలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి యొక్క కార్యాలయము అనుసూచిలో చేర్చబడనందున దానిని అనుసూచిలో చేర్చవలెనని ఇప్పుడు నిర్ణయించడమైనది. అందువలన న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనమునందలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవిని కలిగివున్న వ్యక్తి, భారత సంవిధానపు 191వ అనుచ్ఛేదము క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ లేదా శాసనమండలి సభ్యునిగా ఎన్నుకొనబడుటకు లేక సభ్యునిగా ఉండుటకు నిరర్హత పొందదు.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953ను తగు విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి అపుడు సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలు చేయాలని నిర్ణయించినందున ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) అధ్యాదేశము, 2019 (2019లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2019, జూలై 6వ తేదీన గవర్నరు జారీచేశారు.

పై నిర్ణయాన్ని అమలుపరచుటకై సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడమైనది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ జీతములు, పించను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.